## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:273 | సోమవారం 05-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో అవగాహన ఒప్పందం..

- అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.
- ఈ ప్రాజెక్ట్ ద్వారా 25,000 ఉద్యోగాలు సృష్టించబడతాయి.
- క్రియేటర్ ల్యాండ్ విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి సహాయపడుతుంది.
- ఇది రాష్ట్రంలోని స్థానిక ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది.
- ఈ ప్రపంచ స్థాయి టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, కథల తయారీ మరియు AI ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుంది.
- అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు ప్రపంచ భాగస్వామ్యాలతో క్రియేటర్‌ల్యాండ్ అకాడమీ యువతకు నైపుణ్యం కల్పించే వేదికగా ఉంటుంది.
- క్రియేటర్ ల్యాండ్ సృజనాత్మక మరియు డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా మారుతుంది.



అమరావతి: భారతదేశపు తొలి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజా రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ శుభపరిణామాన్ని ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. 25,000 ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపొందిందని వివరించారు. పేజీ 2లో

### త్వరలోనే మిగిలిన నామినేటెడ్

## పదవుల భర్తీ

మే 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి చేస్తారు.
కడపలో మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

2లో



## విజయవాడలో

### ఈదురుగాలులతో భారీ వర్షం

- విజయవాడ నగరంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.
- దీని కారణంగా నగరంలో జనజీవనం స్తంభించింది.
- పలు ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది.
- వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

2లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం: హరీశ్‌రావు

»విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.



2లో

# మిస్ వరల్డ్ పోటీలు..

## హైదరాబాద్ చేరుకున్న బ్రెజిల్ బ్యూటీ జెస్సికా



హైదరాబాద్ లో ప్రపంచ సుందరీమణుల సందడి మొదలైంది. మే10న హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో ప్రపంచ అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్ కు చేరుకుంటున్నారు. ఈ కంటెస్ట్ లో పాల్గొనేందుకు బ్రెజిల్ సుందరి జెస్సికా స్కాండుజ్ పెడ్రోసో ఆదివారం (మే4) శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారుల బృందం సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు.

మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ రెడీ అయ్యింది. మే 10నుంచి మే 31 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్ లో సందడి చేయనున్నారు. ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. తొలిసారి హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి.

గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. మే 31న ఫైనల్స్ ఉంటాయి. ఈ పోటీల్లో పాల్గొనే బ్యూటీలు మే 8లోపు హైదరాబాద్ చేరుకోనున్నారు. తొలిసారి హైదరాబాద్ లో జరగనున్న ఈ అందాల పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి వివిధ దేశాల సుందరీమణులు, వారి ప్రతినిధులు పాల్గొంటారు.




# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ





2లో

# సంపాదకీయం

## ఆంధ్ర ప్రగతికి అమరావతి

అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయి. మూడేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజధాని పనులు వేగంగా, గడువులోపు పూర్తవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఇదొక శుభపరిణామం.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి కొందరిదే అన్న భావనను ఒక వర్గం ప్రజల్లో బలంగా వ్యాపింపజేయడంలో జగన్ రెడ్డి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు ఆయన మళ్లీ ప్రతిపక్షంలో ఉన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణం పూర్తయ్యే వరకు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి.

భారతదేశంలో బెంగళూరు, హైదరాబాద్ మాత్రమే ఐటీకి కేరాఫ్‌గా అభివృద్ధి చెందాయంటే ఎస్.ఎం.కృష్ణ, చంద్రబాబు పోటీపడటం వల్లనే. అప్పట్లో కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా ఉన్న వీరిరువురూ ఐటీని అభివృద్ధి చేయడంలో పోటీ పడ్డారు.

రాజధాని నిర్మాణం కోసం యాభై వేల ఎకరాలు అవసరమా? అని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది అపర మేధావులు ఇప్పటికీ కూనిరాగాలు తీస్తున్నారు. ఇలాంటి వాళ్లు హైదరాబాద్ అభివృద్ధి ఎలా జరిగిందో తెలుసుకోవాలి.

అమరావతి నిర్మాణానికి ఖర్చు చేయబోయే డబ్బుకు రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధం లేదు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చిన భూముల్లో ప్రభుత్వానికి తన వాటాగా వచ్చే భూమిని అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చుకుంటున్నారు. అందుకే ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అయింది.

హైదరాబాద్ ఈ స్థితికి రావడానికి మూడు దశాబ్దాలకు పైగా సమయం పట్టింది. అమరావతిలో కూడా అభివృద్ధి జరిగితే భూములు ఇచ్చిన రైతులు మైనారిటీలు అవుతారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారి సంఖ్యే అధికంగా ఉంటుంది. ఇప్పుడు జగన్ అండ్ కో ఏడుస్తున్నట్టుగా 'ఆ వర్గం' వారు ఎక్కడుంటారో కూడా తెలియదు.

అమరావతిలో చేపట్టిన పనుల వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి దాదాపు పదివేల కోట్ల రూపాయలు సమకూరుతాయి. ఈ డబ్బుతో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించవచ్చు. చంద్రబాబు చెప్పే మోడల్ ఇదే.

ప్రధానమంత్రి శుక్రవారం నాడు ప్రారంభించిన పనులతోనే రాజధాని నిర్మాణం సంపూర్ణం కాదు. ప్రభుత్వ నిర్మాణాలతో పాటు ప్రైవేటు రంగంలో కూడా నిర్మాణాలు జరిగినప్పుడే రాజధానికి ఒక రూపు వస్తుంది. "అమరావతి పేరిట ఒక వర్గం ప్రజలకు మేలు చేసేందుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అవసరమా? రాష్ట్ర ప్రజలందరికీ చెందిన సొమ్మును ఒకే చోట ఖర్చు చేయడం ఏమిటి?" అని ప్రజలలో విష ప్రచారం చేస్తున్న వారికి వాస్తవం తెలియక కాదు. అమరావతి నిర్మాణానికి ఖర్చు చేయబోయే డబ్బుకు రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధం లేదు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చిన భూముల్లో ప్రభుత్వానికి తన వాటాగా వచ్చే భూమిని అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చుకుంటున్నారు. అందుకే ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అయింది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి గ్రహణాలన్నీ ఇప్పుడు తొలగిపోయాయి. నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం మూడేళ్లలో రాజధాని నిర్మాణానికి నేను కూడా భుజం కలుపుతానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అమరావతి కేవలం రాజధాని కాదు%-% ఒక శక్తి అని, రాజధాని పూర్తయితే రాష్ట్ర జీడీపీ ఎక్కడికి వెళుతుందో ఊహించగలనని కూడా ప్రధాని చెప్పారు. ఇదే అమరావతికి, ఇదే ప్రధానమంత్రి సుమారు పదేళ్ల కిందట శంకుస్థాపన చేశారు. కాలూ చేయీ కూడదీసుకొని పనులు ప్రారంభించి, ఒకస్థాయికి చేర్చేసరికి రాష్ట్రంలో ప్రభుత్వం మారి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారు. మూడు రాజధానుల పల్లవి అందుకున్నారు. అప్పటి నుంచి అమరావతికి గ్రహణం పట్టింది. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అప్పటికే ఖర్చు చేసిన పది వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయింది. అమరావతిని భ్రమరావతిగా, కమ్మరావతిగా అభివర్ణించారు. వైసీపీకి చెందిన కాలనాగులు రాజధానిపై విషం చిమ్మాయి. ఫలితంగా ఆంధ్రుల కలల రాజధాని శ్మశానంగా మారింది. రేపటి కోసం చంద్రబాబు కలలుగన్న అమరావతి ఉసురు తీయాలనుకున్నారు. అమరావతి తమది కాదన్న భావనను ఒక వర్గం ప్రజలలో నూరి పోశారు. ఇది గతం! అమరావతి చంద్రబాబుది కాదు. లోకేశ్‌ది కాదు. ఆ సామాజిక వర్గానిదీ కాదు. రేపటికోసం నిర్మితం కాబోతున్న నగరమది. రేపటి తరం ఆ ఫలితాలను అందుకుంటుంది.

శుభపరిణామాలు...

ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయి. మూడేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజధాని పనులు వేగంగా, గడువులోపు పూర్తవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఇదొక శుభపరిణామం. ఎందుకంటే, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు 2029 వరకు అధికారంలో ఉంటాయి. నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పనులు జరిగితే ఆలోపే రాజధాని నిర్మాణం పూర్తవుతుంది. ఆ తర్వాత ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ రాజధానిని కదిలించలేరు. అయితే, ఇల్లు అలకగానే పండుగ కాదన్నట్టుగా శుక్రవారం నాటి ప్రధాని హామీతో అంతా సవ్యంగా జరుగుతుందని భావించలేం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతిపై అంతులేని ద్వేషాన్ని పెంచుకున్నారు. రాజధానికోసం భూములు ఇచ్చిన రైతుల ముఖాలు చూడ్డానికి కూడా అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఇష్టపడలేదు. గత ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిందిగానీ, వైసీపీకి అనుబంధంగా మారిన పోలీసులు, అధికారులు, జర్నలిస్టులుగా చలామణి అవుతున్న వాళ్లు, మేధావుల ముసుగులో తిరగాడుతున్న వాళ్లు, పిల్ల సైకోలు ఇప్పటికీ చురుగ్గానే పనిచేస్తున్నారు. ఈ శక్తులు మారీచులుగా మారి అమరావతి నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించవచ్చు. రాజధాని ప్రాంతంలో అరటి తోటలు తగులబెట్టడం%-% కులం చిచ్చు పేరిట రాష్ట్రంలో రైళ్లను ధ్వంసం చేయడం వంటి సంఘటనలను మళ్లీ చూడాల్సి రావచ్చు. హైసెక్యూరిటీ ఉండే విమానాశ్రయాలలో కోడికత్తులను చూశాం. నట్టింట్లో గొడ్డలి వేటునూ చూశాం. ఇలాంటివి మళ్లీ జరగవన్న గ్యారంటీ ఏమిటి? కులాలపరంగా ఆంధ్రప్రదేశ్ అతి సున్నితమైన రాష్ట్రం. కులం కోసం కత్తులు దూసుకుంటారు. తెలంగాణలో మాదిరి ఈ రాష్ట్రం నాది%-% మాకు రాజధాని లేకపోతే ఎలా? అన్న భావన తక్కువ. ఈ కారణంగానే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి కొందరిదే అన్న భావనను ఒక వర్గం ప్రజల్లో బలంగా వ్యాపింపజేయడంలో జగన్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు ఆయన మళ్లీ ప్రతిపక్షంలో ఉన్నారు. శాసనసభలో సంఖ్యాపరంగా జగన్ బలహీనంగా ఉన్నప్పటికీ కుల, మత అభిమానంతోపాటు రాజశేఖరరెడ్డి కుమారుడన్న అభిమానం కలగలిపి మొత్తం మీద 40 శాతం ప్రజలు ఇప్పటికీ తనకు అండగా ఉన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణం పూర్తయ్యే వరకు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. ఎంత మంచి పంట వేసినా దానికి చీడపీడలు

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ

మొదటిపేజీ తరువాయి



ప్రధాని నరేంద్ర మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు.

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ సమావేశం జరిగింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. అంతకు ముందు రోజే నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానిని ఆయన నివాసంలో కలుసుకున్నారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని నాడు సీసీఎస్ వెల్లడించింది. ఇక శుక్రవారం సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.

2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత్ వాయుసేన పాక్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

# క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో అవగాహన ఒప్పందం..

మొదటిపేజీ తరువాయి

విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించడానికి, పెద్దఎత్తున అభివృద్ధి చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో స్థానికుల ప్రతిభను ప్రపంచానికి అందించే శక్తిమంతమైన సాధనమిదని చెప్పారు.

ఈ ప్రపంచస్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, కథల తయారీతో పాటు ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుందని వెల్లడించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్‌ల్యాండ్ అకాడమీ వేదిక కానుందని తెలిపారు. సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా ఇది మారుతుందన్నారు.

# కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చేస్తారా..? బ్రిటన్ మంత్రి ఏమన్నారంటే?



బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు.

దిల్లీ: బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నీ సానుకూలంగా జరిగితే.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం రావొచ్చని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై భారత్ సాంస్కృతిక శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం లీసా నాండీ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు.

సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్‌లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. " సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది. ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. అందుకు భారత్ కూడా మద్దతిస్తుందని ఆశిస్తున్నాం" అని లీసా తెలిపారు. భారత్ పర్యటన కోసం శుక్రవారం దిల్లీ చేరుకున్న ఆమె.. సాంస్కృతిక శాఖకు సంబంధించిన పలు ఒప్పందాల గురించి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చలు జరుపుతున్నారు.

మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాగా, భారత్‌కు చెందిన 108 క్యారెట్ల విలువైన కోహినూర్ వజ్రాన్ని 1849లో మహారాజ్ దులీప్ సింగ్.. విక్టోరియా మహారాణికి ఇచ్చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రం వారి ఆధీనంలోనే ఉంది. రాణి కిరీటంలో అమర్చారు. అయితే, దానిని తిరిగి తీసుకోవాలని భారత ప్రభుత్వం దౌత్యమార్గాల్లో ప్రయత్నించినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.

### త్వరలోనే మిగిలిన నామినేటెడ్

# పదవుల భర్తీ

మొదటిపేజీ తరువాయి

మే 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

అమరావతి: మే 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గంతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతం అవడంలో కార్యకర్తల కృషిని చంద్రబాబు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమాన్ని చేపట్టినా వైకాపా వాళ్లు విమర్శలు చేస్తున్నారని.. తెదేపా శ్రేణులు వాటిని తిప్పికొట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

# విజయవాడలో ఈదురుగాలులతో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి

నగరంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది.

విజయవాడ: నగరంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది.

విజయవాడలోని మొగల్రాజపురం, పటమట ప్రాంతాల్లో భారీ వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచింది. పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోకి వర్షపు నీరు చేరింది. భారీవర్షాల వల్ల ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేశారు. శ్రీకనకదుర్గానగర్ గుండా భక్తులు రాకపోకలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశారు.

పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు కొన్ని చోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. ఉయ్యూరు-కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కృష్ణా జిల్లాలో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం జరిగింది.

# సిబిఎస్ఇ ఫలితాల తేదీ ఇంకా ఖరారు చేయలేదు



న్యూఢిల్లీ : సిబిఎస్ఇ 10, 12వ తరగతి ఫలితాల కోసం దేశ వ్యాప్తంగా దాదాపు 42లక్షల మందికి పైగా విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నెల 6న ఉదయం 11గంటలకు సిబిఎస్ఇ 10, 12వ తరగతి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు బోర్డు పేరిట ఒక సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంది. దీనిన్ని సిబిఎస్ఇ ఖండించింది. ఆ లేఖ నకిలీదని, దాన్ని తాము విడుదల చేయలేదని సిబిఎస్ఇ స్పష్టం చేసింది. బోర్డు ఫలితాల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన ఏదీ తాము విడుదల చేయలేదని బోర్డు తేల్చి చెప్పింది. ధ్రువీకరణ కాని వార్తల్ని షేర్ చేయవద్దని, సరైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులను కోరింది.మన దేశంలో 7,842 కేంద్రాలు, మరో 26 దేశాల్లో నిర్వహించిన సిబిఎస్ఇ 10, 12వ తరగతి పరీక్షలకు దాదాపు 42లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 24.12 లక్షల మంది పదో తరగతి పరీక్షలు, 17.88లక్షల మంది 12వ తరగతి పరీక్షలు రాశారు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 మధ్య సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# మొన్న రీ స్టార్ట్..

### ఇప్పుడు భారీ ప్రాజెక్ట్.. అమరావతికి భారీ ప్రాజెక్ట్.. దేశంలోనే తొలి..

25వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అమరావతిలో క్రియేటివ్ ల్యాండ్ ఏర్పాటునకు ఒప్పందం కుదిరిందన్నారు.

ఇటీవలే అమరావతి పనులు రీస్టార్ట్ అయ్యాయి. ఇప్పుడు ఓ భారీ ప్రాజెక్ట్ రాజధానికి రానుంది. దీనికి సంబంధించి ఒప్పందం కుదిరింది. ముంబైలో జరుగుతున్న వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్) 2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా ఏపీకి వచ్చే సందర్శకుల కోసం థీమ్‌పార్క్‌లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు చేయనున్నారు.

ఈ మేరకు క్రియేటివ్ ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ సాజ్ రాజ్ కురుప్‌తో పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ ఆమ్రపాలి ఒప్పందం కుదుర్చుకున్నారు. రాష్ట్రాన్ని చలనచిత్ర, వినోద, పర్యాటక రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు తాము చేస్తున్న ప్రయత్నాల్లో.. క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం ఒక మైలురాయిగా నిలుస్తుందని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.

అమరావతిలో క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రాజెక్ట్ ఒప్పందంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే తొలి ట్రాన్స్ మీడియా ఎంటర్ టైన్ మెంట్ సిటీ అమరావతియేనని ఆయన తెలిపారు. 25వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అమరావతిలో క్రియేటివ్ ల్యాండ్ ఏర్పాటునకు ఒప్పందం కుదిరిందన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల మేర ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడంతో పీజీసెట్, లాసెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా సీఎం, మంత్రులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో భారీ చేరికలు



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.04)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలన మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష అని,ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనను అంతమొందించుటకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.ఇటీవల భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన బీజేవైఎం జిల్లా నాయకులు దేవరుప్పల పృథ్వీరాజ్ వారి అనుచరగణంతో కలిసి నేడు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో (బిఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా దేవరుప్పల పృథ్వీరాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండల శాఖ సూచనలతో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టి,నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తెలియజేయడం జరిగింది.దేవరుప్పల పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పెంచికల సత్యశివసాయిప్రసాద్,గోరుకంటి శివకుమార్,ఆకుల సాయి కుమార్,కాశబోయిన శ్రీనివాస్,ఉప్పలంచి నరేందర్,ఎండీ ఫసియుద్దీన్,రాగిరు భరత్ గౌడ్,ఉప్పలంచి రాజు,పారెల్లి నరేష్,ఉడుత దయాకర్,కుక్కునూరు సాయి చారి,దేవరుప్పల రాజ్ కుమార్,యర్రంశెట్టి నరేష్,మడిపడిగే శ్రీధర్,బోయినీ ప్రేమ్ రాజ్,మెగోటి పవన్,కుషంగుల ప్రవీణ్ ముదిరాజ్,సయ్యద్ అస్లాం,పెంచికల సాయిచంద్ర, పులిల మనోజ్,రామావత్ రాజ్ కుమార్,పంజాల ఫన్నీ గౌడ్,దేవరుప్పల ప్రదీప్ రాజ్,దేవరుప్పల రంజిత్,దేవరుప్పల నందీశ్వర్,దొంతి గణేష్,ఎండీ వాజిద్ అలీ,మర్రి శివ,కుషంగుల నాగరాజు ముదిరాజ్,నిమ్మల సతీష్,రామావత్ రాజేందర్,కుషంగుల భాస్కర్ ముదిరాజ్,దేవరుప్పల శివకుమార్,కాశబోయిన వినయ్,డీకొండ నితిన్,లట్ట సాయి ఆదర్శ్,ఇప్ప వంశీ,ఉట్కూరి యశ్వంత్,కట్ట జశ్వంత్, తుపెల్లి విష్ణు సాయి రెడ్డి,కొలిచేలిమి శివ,కుశంగుల చింటూ మరియు లక్ష్మీదేవి గూడెం గ్రామం నుండి జిల్కపల్లి బాలరాజ్,జిల్కపల్లి ఆగయ్య, జిల్కపల్లి రవీందర్,జాల కొండల్,మహేష్ మిరాలకృష్ణ, తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,గాదె కవిత నరేందర్ రెడ్డి,చెంగల వెంకట కిషన్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,మాజీ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరకంటి బాలచందర్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్,నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,గోలి సంతోష్ రెడ్డి,జక్కి నగేష్,కొంతం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన:



- **కోట్లాది రూపాయలతో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి,**
- **అర్హులకే ఇందిరమ్మ ఇల్లు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి:**

**జన సముద్రం న్యూస్ జైపూర్ మే 4:**
చెన్నూరు నియోజక వర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్టు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, ఆదివారం రోజున చెన్నూరు మండలంలోని ఓతుకుల పల్లె గ్రామంలో3 కోట్ల55 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన, దుబ్బ పల్లె గ్రామంలో3 కోట్ల రూపాయల నిధులతో జడ్పీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలను కోట్లాది రూపాయల నిధులతోని అభివృద్ధి చేస్తున్నట్టు, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో నీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిరుపేదలకు మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు డబుల్ వెరిఫికేషన్ చేసిన తర్వాతనే కేటాయించడం జరుగుతుందని, గ్యాస్ సబ్సిడీ రాని ప్రజలు అధికారులను సంప్రదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, హిమవంత రెడ్డి, కరుణాసాగర్ రావు, బాప గౌడ్, మహేష్ ప్రసాద్ తివారి, ఉన్నారు

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం,

- **రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం,**
- **రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం**
- **చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి:**



**జనసముద్రం న్యూస్ భీమారం మే 4:**
అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను, నివాస గృహాల బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, ఆదివారం రోజున భీమారం మండలంలోని పోతనపల్లి, బూరుగుపల్లి, నర్సింగాపూర్, కాజిపల్లి గ్రామాల్లో అకాల వర్షాలు వల్ల దెబ్బతిన్న వరి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకోవడం జరుగుతుందని, రెవెన్యూ , వ్యవసాయ శాఖ, హార్టికల్చర్,అధికారులు పంట నష్టం సర్వే పకడ్బందీగా నిర్వహించాలని తద్వారా బాధితులను ఆదుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ ఏడిఏ భానోత్ ప్రసాద్, భీమారం తహసిల్దార్ ఎం సదానందం, భీమారం వ్యవసాయ శాఖ ఏవో సుధాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, ఏ ఈ ఓ అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, పొడేటి రవి,కొత్తపల్లి మోహన్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, భూక్య లక్ష్మణ్, జరుపుల రాజ్ కుమార్ నాయక్, ఉప్క మల్ల శ్రీనివాస్, కొత్త సత్తిరెడ్డి, అజయ్, సృజన్, సందీప్, శ్రావణ్, ఉన్నారు

## నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.04)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కొండూరు జ్యోతి - వెంకటేష్ గౌడ్ దంపతుల కుమార్తె,కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,గాదె నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల అశోక్,మాజీ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మంచాల రవికుమార్,మాజీ సర్పంచ్ అరిగె సుదర్శన్,మాజీ ఎంపిటిసి ఒగ్గు పాండు,మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,నాయకులు ఎండి మిట్టు,దొంతిరెడ్డి శ్రీనివాస్ రరెడ్డి,దేవరకొండ శ్రీనివాస్,పొట్ట అంజి,డబ్బుకారి రాజేశ్వర్,రాకేష్,శివ,టంగుటూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



- **ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సత్తిరెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.04)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మక్తా అనంతరం గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు సూరకంటి సత్తి రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తి రెడ్డి,పల్లా భాస్కర్ రెడ్డి,శ్రీశైలం,ధర్నాబోయిన కిలందర్, ధర్నాబోయిన జంగయ్య, బింగి ఐలయ్య, బాలబోయిన బాలనర్సింహా, గ్యార వెంకటేష్, ఎలిమినేటి బస్వా రెడ్డి,ధర్నాబోయిన కిరణ్, బండ మీది వెంకటేష్ గౌడ్, కనకబోయిన నర్సింహా, బుట్కూరి యాదయ్య, సాయిలు, రాములు, బిక్షపతి, బాలయ్య, సుగుణందా, శ్రీశైలం, కృష్ణ, మహేష్, గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు వర్మ,రవి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలోఘనంగా ముగిసిన బ్రాహ్మణ ఉచిత సామూహిక ఉపనయనాలు.



**జన సముద్రం న్యూస్ మే4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
బ్రాహ్మణ అఫీషియల్ & ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ సంఘాల వేదిక ఆధ్వర్యంలో దివ్య క్షేత్రం భద్రాచలం శృంగేరి మహాసంస్థానం అంబా సత్రంలో ఆదివారం ఉదయం జరిగిన బ్రాహ్మణ సామూహిక ఉచిత ఉపనయన ములుబ్రాహ్మణ సంఘాల వారుఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం 7 గంటల 11 నిమిషములకు వటువులకు ఉపనయన సుముహూర్తం పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. యజ్ఞోపవీత ధారణ చేసుకున్న18 మంది వటువులకు గాయత్రీ మంత్రం, బ్రహ్మోపదేశం పౌరోహితులు ఉపదేశించారు.యామి జాల.శశికాంత్ శర్మ వశిష్ఠునిగా వ్యవహరించి ఉపనయన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఉపనయన నిర్వాహకులుహరి. రాంప్రసాద్, మోహన్ శర్మ, పలివెల. సాంబశివరావు, పీవీ నరసింహారావు, కృష్ణమూర్తి, రామాచార్యులు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్, అంబాసత్రం పాఠశాల ఉపాధ్యాయులు శివాజీ శర్మ, పాఠశాల విద్యార్థులు, ఉపనయనం చేసుకున్న వటువుల తల్లితండ్రులు, బంధువులు ఉపనయన వటువులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కూడా నిర్వహించారు. అంబా సత్రం వారు, కరి వెన బ్రాహ్మణ సత్రం వారు ఈ కార్యక్రమంలో తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు నిర్వాహకులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆద్య డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.04)**
జనసముద్రం న్యూస్ మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆద్య డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటకొండూర్ మండల పరిధిలో గల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కె శ్రీకర్,హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన..



- **ఎల్కతుర్తి బస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ జంక్షన్ సుందరీకరణ పనులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..**
- **కూడా సహకారంతో ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు**

**జనసముద్రం న్యూస్ హన్మకొండ మే4:**
ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్ జంక్షన్ సుందరీకరణ పనుల్లో భాగంగా వాటర్ ఫౌంటెన్ ,లైటింగ్ పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం ఎల్కతుర్తి బస్ స్టేషన్ లో ఇటీవల ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను పరిశీలించి కార్యకర్తలు అధికారులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి లో పెండింగ్ పనుల పై అధికారులతో ఆరా.. కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే వ్యాపారం ఆర్థిక వృద్ధి బాగుంటుందని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళలకు సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

## తోట కృష్ణ కుటుంబ సభ్యుల పరమశిక్షణ మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి..



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరిజిల్లా**
భువనగిరి పోచమ్మ వాడలో మాజీ కౌన్సిలర్ తోట కృష్ణ కుటుంబ సభ్యులను ఈరోజు భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించడం జరిగింది. వీరి వెంట పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ అజీముద్దీన్, తాడూరు బిక్షపతి, ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్, మరియు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.04)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు జాడ మంజుల - శ్రీనివాస్ దంపతుల కూతురు మహిత (అనూష) సందీప్ కుమార్ ల వివాహామునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ వేడుకలో మాజీ వార్డ్ సభ్యులు జాడ విజయమ్మ,జడ సంతోష్,కట్ట పాండు,జడ సంతోష్ కుమార్,కట్ట వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశ పితామహుడు,తత్వవేత్త, సామాజిక సంస్కర్త,ఆర్థికవేత్త మరియు న్యాయవాది,మహిళా హక్కుల ప్రధాత

- విద్య మరియు జ్ఞాన ప్రచారకర్త,మేధావి మరియు పండితుడు,దార్శనిక నాయకులు డా బాబాసాహెబ్ అంబేద్కర్
- బొక్కా విష్ణు వర్ధన్ రెడ్డి (బిఆర్ఎస్ సీనియర్ నాయకులు) & (చైర్మన్,శుభమస్తు ఇన్ఫ్రా గ్రూప్)



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.04)** జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 212వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా బొక్కా విష్ణు వర్ధన్ రెడ్డి (బిఆర్ఎస్ సీనియర్ నాయకులు) %డ% (చైర్మన్, శుభమస్తు ఇన్ఫ్రా గ్రూప్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.బొక్కా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం.ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారత దేశం లో ఉన్న మతాలు,వర్ణ వ్యవస్థ,కుల వ్యవస్థ,అనుగుణంగా సబండా వర్గాలకు న్యాయం చేసే దిషాగా భారత రాజ్యాంగం వ్రాసిన గొప్ప వ్యక్తి డా బాబాసాహెబ్ అంబేద్కర్.ప్రజాస్వామియంలో ప్రపంచంలోనే అగ్రదేశంగా నిలబెట్టిన ఘనత కూడా ఆయనదే.భారత దేశంలో ఆర్థిక వ్యవస్థ ఆయన రూపోందించిన థీసిస్ "రూపాయి సమస్య మరియు దాని మూలం" లో నుండి వచ్చిందే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.ఈరోజు భారత దేశ ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఉన్నారు అంటే డా.బాబాసాహెబ్ అంబెద్కర్ అందించిన భారత రాజ్యాంగం వల్లే అని తెలియజేసారు.ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూస్తుంది అంటే భారత దేశం యొక్క ప్రజాస్వామిక విలువలవల్లే ఆ ప్రజాస్వామిక విలువలు అందించింది భారత రాజ్యాంగం అని తెలియజేసారు.ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు.ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అద్యక్షులు,అంబేద్కర్ యువజన సంఘం,ఘట్కేసర్ మున్సిపాలిటీ),ఎస్.బాల్ రెడ్డి,కె ఉపేందర్ రెడ్డి,కె నర్సింగ్ రావు,బండారి రాందాస్ (అద్యక్షులు,అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్లుఎస్ కాలనీ),తోక బాలయ్య,చంద్ర మోహన్,గంగారాం ఆంజనేయులు,సి ఆనంద్,సి నిఖిల్,ఎం భరత్,జె అఖిల్,బి యాకేష్,ఏ లలిత్,నాగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి మొక్కు తీర్చుకున్న బీఆర్ఎస్ నాయకులు జెనిగల మహేష్ యాదవ్



**వెల్దండ,మే,05(జనసముద్రం న్యూస్)** ఎక్కయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెనిగల మహేష్ యాదవ్,ఈరోజు మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు ఇటీవలన తెలంగాణ తొలి ఉద్యమకారుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్వహించిన చలో వరంగల్ సభ విజయవంతమైన సందర్భంగా ఈరోజు మైసిగండి మైసమ్మ తల్లి దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు, అదేవిధంగా వచ్చే స్థానిక ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు సిద్ధంగా ఉండాలని వచ్చే స్థానిక ఎలక్షన్లో విజయం మనదే ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి అఖిల్ పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ కే వన్నెతెచ్చిన వ్యక్తి రాజారెడ్డి



- రైతుల కోసం అహర్నిశలు పనిచేశారు.

**ఓడి చెరువు, జన సముద్రం న్యూస్, మే 04 :-** విద్యుత్ శాఖలో పనిచేస్తూ రైతుల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి రాజారెడ్డి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. ఇటీవల ఓడి చెరువు సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన బీద రాజారెడ్డి కి కదిరి దత్తా ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు.అమడగూరు మండలం తుమ్మల పంచాయతీలోని సద్దపల్లి లో రైతు రంగారెడ్డి ,నారాయణమ్మ కు 4 వ సంతానంగా జన్మించిన రాజారెడ్డి 1984 లో విద్యుత్ శాఖ లో చిరు ఉద్యోగిగా చేరి 40 ఏళ్లుగా పనిచేసి మచ్చలేని వ్యక్తిగా విద్యుత్ శాఖలో రాజారెడ్డి పనిచేశారు.విద్యుత్ శాఖ పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికీ రాజారెడ్డి లాంటి మంచి వ్యక్తి ఈ శాఖలో ఉండడం గర్వకారణమన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా రాజారెడ్డి విద్యుత్ శాఖ తరపున మంచి సేవలు అందించారని తెలిపారు. రాజారెడ్డి ఈ స్థాయికి రావడానికి అతని భార్య రానెమ్మ కారణం అన్నారు. ఈ దేశానికి రైతే రాజులా ఈ విద్యుత్ శాఖ లో రాజారెడ్డి రాజులా రైతులకు సేవలు అందించారని,ఆయనకు వెన్నంటి రాణిలా అతని భార్య రాణెమ్మ ముందుకు నడిపించారని పేర్కొన్నారు. రాజారెడ్డి,అతని భార్య రాణేమ్మ ఆయురు ఆరోగ్యాలతో జీవితం గడపాలని ఆ భగవంతున్ని కోరుకొంటున్నానట్లు తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన రాజారెడ్డి,రానెమ్మ దంపతులను ఆశీర్వదించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు,బంధు మిత్రులు ,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## పాత చెరువు తండా లో పోస్ట్ కార్డు ఉద్యమం.



**పుల్లల చెరువు,మే 4 జనసముద్రం న్యూస్:-** వెలిగొండ ప్రాజెక్ట్ తీగలేరు కాలువ పనుల సాధన కోసం రైతులు మొదలు పెట్టిన పోస్ట్ కార్డు ఉద్యమం ఊపందుకుంటుంది. ఆదివారం మండలం లోని పాతచేరువు తండాలో జరిగిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.శాశ్వత కరువు నివారణ కోసం ఇటువంటి మంచి కార్యక్రమానికి రైతుల మద్దతు తప్పకుండా ఉంటుందని స్వచ్ఛందంగా ముందుకువచ్చి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు కె.జానకి రఘు,ఎల్.రాములు, జి.గురునాధం, బంకా .శ్రీనివాసరావు, కోటిరెడ్డి, నాగిరెడ్డి తీగలేరు కాలువ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.వెలిగొండ ప్రాజెక్ట్ ను తక్షణమే పూర్తిచేసి,తీగలేరు కాలువ పనులను ప్రారంభించి పుల్లల చెరువు మండల రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతూ రైతులు పోస్ట్ కార్డు లను రాసి,సంతకాలుచేశారు.రాబోయే రోజుల్లో ఉద్యమాన్నిమరింత తీవ్రతరం చేయాలని,అందుకు రైతులంతా స్వచ్ఛందంగా సహకరిస్తామని ముక్తకంఠం తో చెప్పారు.రైతులకు మేలుజరిగే ఇటువంటి కార్యక్రమాలకు పార్టీల కతీతంగా,రాజకీయాల కతీతంగా అందరూ కలసి కట్టుగా ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు నాగేశ్వరరావు నాయక్, శ్రీను నాయక్,,వెంకటేశ్వర్లు నాయక్,రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పురుగుల లాలయ్య



**వెల్దండ,మే,05(జనసముద్రం న్యూస్)** వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఈదురుగాలులు,వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. శనివారం మండలంలోని కల్వకుర్తి నియోజకవర్గం వివిధ మండలాలలో అదేవిధంగా వివిధ గ్రామాలలో ఏక్వాయిపల్లి, మర్రిపల్లి,ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను నష్టపోయారు వెంటనే రైతులను ఆదుకోవాలి , గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జనసేన పతాక ఆవిష్కరణ

- జయ భవ్యను గ్రామ ప్రజలు ఆశీర్వదించండి: డా"మైఫోర్స్ మహేష్.



**జనసముద్రం న్యూస్, మదనపల్లె, 04 మే 25.** మదనపల్లి మండలంలోని కొండామర్రి పల్లి పంచాయతీలో జనసేన రాష్ట్ర నాయకుడు మైఫోర్స్ మహేష్ సారధ్యంలో మహిళా నాయకురాలు జయ భవ్య ఆద్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఎగురవేశారు. మొదట జనసేన సిద్ధాంతాలలో మొదటిదైన పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమంలో భాగంగా కొండామర్రి పల్లి కు వెళ్లే రోడ్డు మార్గానికి ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి, విజయభారతి విధ్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. సేతు తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు పోతుల సాయినాథ్, రాయచోటి ఇన్చార్జ్ పఠాన్ తో పాటూ రాజంపేట పార్లమెంటుకు సంబందించిన అన్ని నియోజక వర్గాల జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి నిజాయతీ కల్గిన వ్యక్తి స్థాపించిన పార్టీలో పనిచెయ్యడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. గ్రామ స్థాయిలో జనసేన శ్రేణులు సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా ఎన్నికై ప్రజలకు అన్ని విధాలా సహాయం చేసినపుడే పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చిన వాళ్ళు అవుతాం అన్నారు. కొండామర్రి పల్లెలో రానున్న స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున జయభవ్య సర్పంచ్ అభ్యర్థిగా నిలబడుతుందని తనకు గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి జనసేన చేయనున్న ప్రజా సేవలో పాలు పంచుకోవాలని కోరారు.

## 2005-2006 వ సంవత్సరం పదోవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

- అప్పటి ఉపాధ్యాయులకు సన్మానించిన విద్యార్థులు
- పాఠశాల యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు

**అమడగూరు,జన సముద్రం న్యూస్,మే 04:-** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది ఒక పాఠశాల లేదా కళాశాల నుండి గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులు మళ్లీ ఒకచోటకి వచ్చి,ఒకరినొకరు కలుసుకోవడానికి నిర్వహించే ఒక కార్యక్రమం.దీనిలో భాగంగా పూర్వ విద్యార్థులు తమ స్నేహితులు,గురువులు మరియు పాఠశాల యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు,ఒకరితో ఒకరు ఆత్మీయతను పంచుకుంటారు.అదే రీతిలో అమడగూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 వ సంవత్సరం లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ



సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు కాశీమ్ ఖాన్,కృష్ణా నాయక్,సాధిక్ వలీ,వీరేంద్ర ని విద్యార్థులు ఘనంగా సన్మానించారు.అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు.విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముక్తాల శేఖర్ జన్మదిన వేడుకలు



**వెల్దండ,మే,05(జనసముద్రం న్యూస్)** ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ ముక్తాల శేఖర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ నరసింహ బోకే పూలమాల శాలువాతో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముక్తాల శేఖర్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదులపల్లి శ్రీను,దేవేందర్,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.04)** జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కనుకబోయిన గోపాల్ కుమారుడు బిఆర్ఎస్వి నాయకుడు కనకబోయిన నవీన్ – రమ్య ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,గాదె నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## కలికిరి ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల దగ్గర కూలి పనులు చేయించడంపై స్పందించిన జాతీయ బాలల హక్కుల కమిషన్.




Rajesh Kumar Singh
Registrar
GOVERNMENT OF INDIA
NATIONAL COMMISSION FOR PROTECTION OF CHILD RIGHTS
NCPCR

**జనసముద్రం న్యూస్, కలికిరి, మదనపల్లి, 04 మే 2025:** వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు సూచించిన బాలల హక్కుల కమిషన్, – జ్యువెనల్ జస్టిస్ చట్టం 2015, బాల కార్మికుల నియంత్రణ చట్టం 1956 అనుసరించి చర్యలు తీసుకోవాలని సూచించిన కమిషన్. – వారం రోజుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కమిషన్ ముందు హాజరు పరచాలని ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతికి చెందిన సామాజిక కార్యకర్త తూపల్లి నందకిషోర్ చేసిన ఫిర్యాదు పై జాతీయ బాలల కమిషన్ ఈ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# గుడివాడలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మే.04.**
ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే....రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగించాలంటూ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే... గుడివాడ పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు.గుడివాడ పట్టణంలోని గుడ్ మెన్ పేట, కోతి బొమ్మ సెంటర్,బస్టాండ్ రోడ్డు, సత్యనారాయణపురం, అరవపేట, స్లేటరు పేట తదితర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం కమిషనర్ సింహాద్రి మనోహర్ తో కలిసి ఎమ్మెల్యే రాము పర్యటించారు.ఆయా ప్రాంతాల్లో ఉదయం కురిసిన వర్షానికి రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడాన్ని గుర్తించిన ఎమ్మెల్యే రాము.... రోడ్లపై నిలిచిన నీటిని బయటకు



వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కొద్దిపాటి వర్షానికె పరిస్థితి ఈ విధంగా ఉంటే రాబోవు వర్షాకాలంలో సమస్య పెద్దదిగా మారే లోపు.... డ్రైనేజీల అభివృద్ధికి అంచనాలు రూపొందించాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... గుడివాడలో దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో పట్టణ వ్యాప్తంగా సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నాయన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశామన్నారు.పట్టణంలోని సమస్యలు లెక్కలేనని ఉండడంతో..... పట్టణంలో ఏదో ఒక ప్రాంతంలో ఇబ్బంది ఎదురవుతుందన్నారు. ప్రజా సమస్యల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ఉన్న సమస్యలను ముందుగా పరిష్కరిస్తున్నామన్నారు. రాబోవు నాలుగేళ్లలో గుడివాడ పట్టణంలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీల సమస్యలను పరిష్కరించే దిశగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, పలువురు మున్సిపల్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## శిరిగిరిపాడు లో పోలీసుల కార్డన్ సెర్చ్..



● **భారీ ఎత్తులో మారణాయుధాలు స్వాధీనం**

**జనసముద్రంన్యూస్, మే 4, వెల్దుర్తి మండలం**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో ఇటీవల ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరువర్గాలు ఘర్షణ పడిన నేపథ్యంలో గురజాల డిఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ లో భారీ ఎత్తున మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇలా భారీ ఎత్తున మారణాయుధాలు దొరకటం తో ఇక ముందు ముందు ఏం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో శిరిగిరిపాడు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## మదనపల్లి -కదిరి జాతీయ రహదారి లో ఘోర రోడ్ ప్రమాదం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 04 మే 2025:-**
అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలంలోని పెద్దపాలెం బ్రిడ్జి వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి.

## స్వామి వివేకానంద అవార్డు అందుకున్న ముక్కారూపానంద రెడ్డి

**ముక్కా వారి పల్లె, జన సముద్రం న్యూస్ ,మే 04,**
ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ & రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ %ဠ% ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ అధినేత, రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మందికి చూపునందించి ప్రపంచాన్ని చూడగలిగే విధంగా పేద ప్రజలకు కంటి చూపు దాతగా పేరు పొందిన ముక్కా.రూపానంద రెడ్డి వారి పుట్టినరోజు మరియు వారి వివాహ మహోత్సవం వేడుక రోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ %ဠ% శాశ్వత నిత్య అన్నదాత %ဠ% జీవనజ్యోతి ఆనంద నిలయం ఇంటర్నేషనల్ చైర్మన్ %ဠ% జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు, ఏపీ పిటిడి డి ఇ ఏ, రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి దుశ్యాలువాతో సన్మానించి స్వామి వివేకానంద అవార్డు అందించారు రైల్వే కోడూరు



నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మందికి కంటి ఆపరేషన్ ల ద్వారా చూపునందించి ఎంతోమంది హృదయాలను గెలుచుకున్న సౌమ్యుడు మకుటం లేని మహారాజు ముక్కారూపానందరెడ్డి వారికి స్వామి వివేకానంద అవార్డు వరించింది. భారీ సంఖ్యలో ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న యరపతినేని .



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 4.**
పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణం నందు గ్రామ దేవతగా కొలువైయున్న శ్రీ గంగమ్మ తల్లి జన్మదిన తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా గంగమ్మ తల్లి దేవస్థానం నందు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది.

## నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన మంత్రి



**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మే 4:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లి మండలం, బెస్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేనల్లుడు మౌర్యా రెడ్డియనమల మదన్మోహన్, తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, జయరాం మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్, గంటా వెంకటకృష్ణ, సయ్యద్ ఉత్తరహమద్,కె రెడ్డి సిద్దక వెంకట్రాంరెడ్డి,నాగరాజు ఓబులేసు, రవికుమార్ రాజు అశోక్ రాజు, ధర్మరాజు మాజీ జడ్పిటిసి రెడ్డి యాదవ్, సునీల్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు మదనపల్లెలో యువకుడు బలి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 04 మే 2025:**
లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళ లేక ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లె మండలంలో తీవ్ర కలకలం రేపుతుంది. పోలీసుల కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలంలోని వేంపల్లి పంచాయతీ, జంగాలపల్లి కు చెందిన రైతు చిన్న రెడ్డప్ప కొడుకు శ్రీకాంత్ (26) లోన్ యాప్ ద్వారా కొంత అప్పు తీసుకుని సకాలంలో చెల్లించలేక పోయాడు. దీంతో లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులు అధికమయ్యాయి. కుటుంబీకులకు లోన్ తీసుకున్న విషయం తెలిసిపోయేలా చెప్పి.. మరీ బాధించడంతో తీవ్ర మనస్థాపానికి గురైయ్యాడు. జీవితం పై విరక్తి చెంది న ఆయువకుడు ఊరికి సమీపం లోని తన రోజా పూల తోట వద్దకు చేరుకుని, పురుగుల మందు తాగి ఆదివారం ఉదయం10 గంటలకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి యువకున్ని హుటా హుటిన మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. ఆస్పత్రిలో వెంటిలేటర్ కూడా లేకపోవడంతో ఆ యువకుడు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు..

## బందర్ ఎంపీ కొనెగళ్ళ నారాయణరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పోలూరి



**జనసముద్రంన్యూస్, మాచర్ల , మే 4**
మా శ్రేయోభిలాషి, మాజీ బందర్ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ చైర్మన్ అయిన కొనెగళ్ళ నారాయణరావు, ఎప్పుడూ ప్రజాసేవలో ఉండే నాయకుడు కి మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పోలూరి నరసింహారావు ఆకాంక్షించారు.

# పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● **రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మే 4:-**
పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లి మండలం, దిన్నెపాడు గ్రామంలో2.30 లక్షలతో నిర్మించిన (మినీ గోకులం) పశువుల షెడ్డును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులందరూ ప్రభుత్వ పథకాలను సద్విని చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి మినీ గోకులాలను మంజూరు చేయడం జరిగిందని రైతులందరూ ఈ పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మినీ గోకులాల వల్ల పశువులు ఎండ, వాన, చలి వంటి సమస్యలకు ఇబ్బందులు పడకుండా ఆరోగ్యంగా జీవిస్తాయన్నారు. మినీ



గోకులాల వల్ల పాడి రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకుడు యనమల మదన్మోహన్, బిజెపి నాయకుడు కొండూరు వెంకటరామరాజు, తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, జయరాం పకీరయ్య ఆరిఫ్, భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య, సుధాకర్ , ఓబులేసు, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్, తుమ్మల శ్రీధర్ సయ్యద్,ముక్తార్ అహ్మద్, కె రెడ్డి, సిద్దక వెంకటరామిరెడ్డి నాగరాజు, రవికుమార్ రాజు అశోక్ రాజు, ధర్మరాజు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు తేనీటి విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ మే 4:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండలం, పర్వతరెడ్డిగారిపల్లి కు చెందిన రామ్మోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటిలో తేనీటి విందుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మంత్రివర్యులకు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి, యనమల మదన్మోహన్, జయరాం, ఓబులేసు, రవిరాజు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి చర్యలు

● **మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మే 4:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండల పర్యటన సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలంలోని నరసింహారాజుగారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులు మరమ్మతులకు గురయ్యాయని



వీటిని వెంటనే రిపేరు చేయించాలని మంత్రివర్యులకు ఆ గ్రామ ప్రజలు తెలిపారు.దీంతో వెంటనే స్పందించిన మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పాఠశాల నూతన గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యనమల మదన్ మోహన్, తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి మాజీ జడ్పిటిసి రెడ్డి యాదవ్, జయరాం పకీరయ్య,మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్,తుమ్మల శ్రీధర్,సిద్దక వెంకట్రామిరెడ్డి, నాగరాజు, రవికుమార్ రాజు, అశోక్ రాజు , ధర్మరాజు, భాస్కర్ రెడ్డి సయ్యద్,ముక్తార్ అహ్మద్ ఓబులేసు భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు ప్రజలు మండిపల్లె అభిమానులు పాల్గొన్నారు

# ఆధార్ స్పెషల్ డ్రైవ్

AADHAAR

**జనసముద్రంన్యూస్, మే 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి**
మే నెల 05 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ స్పెషల్ డ్రైవ్ లు జరగనున్నాయి. ముఖ్యంగా

**పిల్లలకు కొత్త ఆధార్ కార్డులు**
5 & 15 సంవత్సరాలు దాటిన వారికి తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేయడం
పుట్టిన తేది మార్పు ,పేరు మార్పు ,వేలిముద్రలు మరియు ఫోటో అప్డేట్లు చేయడం, అడ్రస్ మార్పులు, లింగం మార్పు, ఫోన్ నెంబర్ లింక్, మెయిల్ ఐడి లింక్ ,ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్

**కారంపూడి మండలం లో ఆధార్ షెడ్యూలు:-**
ఒప్పిచర్ల-1 - మే 05, నరమాలపాడు - మే 06, కారంపూడి-2 - మే 07,08, ఒప్పిచర్ల-2 - మే 12, మిరియాల - మే 13, చింతపల్లి - మే 14, పేటసన్నేగండ్ల - మే 15, పైన తెలిపిన షెడ్యుల్ ప్రకారము సదరు గ్రామం వారు ఆధార్ క్యాంప్ ను వినియోగించుకోగలరనీ కారంపూడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేశారు.

# రాయచోటి నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు మహర్దశ....

- .....రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- 6.25 కోట్లతో నియోజకవర్గంలో ప్రారంభం కానున్న రహదారుల నిర్మాణం....
- నాబార్డ్ బ్యాంకు 30 విడత లో రాయచోటి నియోజకవర్గానికి విడుదల కానున్న 4.16 కోట్ల రూపాయల నిధులు....
- రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాయచోటి నియోజకవర్గానికి విడుదల కానున్న 2.09 కోట్ల రూపాయల నిధులు.....



**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 04:** రాయచోటి నియోజకవర్గం లో గ్రామీణ రహదారులకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ రానున్నట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ ను సుమారు 12.06 కోట్లతో రాయచోటి నియోజకవర్గం లో వివిధ గ్రామాలలో పాడైపోయిన వివిధ రహదారుల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగా చిన్నమండెం మండలంలో రాయచోటి - మదనపల్లి రహదారి నుండి సద్దలగుట్ట పల్లికి 01 కిలోమీటర్ రహదారి, చిన్నమండెం మండలంలో రాయచోటి-మదనపల్లి రహదారి నుండి రెడ్డివారి పల్లికి 1.5 కిలోమీటర్ల రహదారి, రాయచోటి మండలంలో మాధవరం నుండి మధ్య వాండ్లపల్లి కి 3.5 కిలోమీటర్ల రహదారి, రాయచోటి మండలంలో మాసాపేట - కాటిమాయకుంట రహదారి నుండి అడ్డు వాండ్లపల్లికి 1.91 కిలోమీటర్ల రహదారి, గాలివీడు మండలంలో ఆర్కే రోడ్డు నుండి గోపనపల్లి మీదుగా కేజీ రోడ్డుకు 4.51 కిలోమీటర్ల రహదారి, లక్కిరెడ్డిపల్లి మండలంలో ఆర్వీ రోడ్డు నుండి ఎడిగపల్లి వరకు 3.41 కిలోమీటర్ల రహదారి, రామాపురం మండలంలో ఆర్వీ రోడ్డు నుండి ఏకిలపల్లి కి 01 కిలోమీటర్ రహదారి, సంబేపల్లి మండలంలో సి కె రోడ్డు నుండి దిన్నెపల్లికి 2.8 కిలోమీటర్ల రహదారి, సంబేపల్లి మండలంలో సికె రోడ్డు నుండి పీజీ పల్లి మీదుగా శెట్టిపల్లి రోడ్డుకు 5.53 కిలోమీటర్ల రహదారి, సంబేపల్లి మండలంలో సికె రోడ్డు నుండి దేవళంపేట వరకు 02 కిలోమీటర్ల రహదారి, చిన్నమండెం మండలంలో చిన్నమండెం - కాలిబండ రహదారి నుండి చిన్న రాజు పల్లి కి 03 కిలోమీటర్ల రహదారులను, నియోజకవర్గ మొత్తంలో 11 రహదారులను 27.16 కిలోమీటర్ల రహదారులను సుమారు 12.06 కోట్ల రూపాయలతో నిర్మించాలని పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరును కోరారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ..... గ్రామీణ రహదారుల పునరుద్ధరణ మరియు నిర్మాణంలో భాగంగా నాబార్డ్ బ్యాంకు 2024-25 వ సంవత్సరానికి గాను 30వ విడత లో భాగంగా రాయచోటి నియోజకవర్గంలోని వివిధ రహదారుల పునరుద్ధరణ మరియు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి పాలనాపరమైన అనుమతులు లభించినట్లుగా మంత్రివర్యులు పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నాబార్డ్ బ్యాంకు ద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద 4.16 కోట్ల రూపాయలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 2.09 కోట్ల నిధులు మొత్తం 06.25 కోట్లతో వివిధ నిర్మాణాలను చేపట్టనున్నట్లుగా మంత్రివర్యులు పేర్కొన్నారు. చిన్నమండెం మండలంలో రాయచోటి-మదనపల్లి రహదారి నుండి రెడ్డివారి పల్లికి 1.5 కిలోమీటర్ల రహదారి, గాలివీడు మండలంలో ఆర్కే రోడ్డు నుండి గోపనపల్లి మీదుగా కేజీ రోడ్డుకు 4.51 కిలోమీటర్ల రహదారి, రాయచోటి మండలంలో మాధవరం నుండి మధ్య వాండ్లపల్లి కి 3.5 కిలోమీటర్ల రహదారి, రాయచోటి మండలంలో మాసాపేట - కాటిమాయకుంట రహదారి నుండి అడ్డు వాండ్లపల్లికి 1.91 కిలోమీటర్ల రహదారి, సంబేపల్లి మండలంలో శెట్టిపల్లి నుండి తిమ్మక్క గారి పల్లి మీదుగా పెద్దబిడికి వరకు 2.87 కిలోమీటర్ల రహదారుల నిర్మాణాన్ని వెంటనే చేపట్టనున్నట్లుగా మంత్రివర్యులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామీణ రహదారులకు మహర్దశ వచ్చినట్లుగా మంత్రివర్యులు పేర్కొన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణంతో గ్రామాలలోని రైతులకు ఎంతో లబ్ధి చేకూరనుందని అన్నారు.

# పల్లె నిద్ర



- పోలీసు శాఖ ప్రజల యొక్క రక్షణకు మాత్రమే కాదు. ప్రతి గ్రామస్థుడి తో మానవీయ సత్సంబంధాలు నెలకొల్పాలి అనే సంకల్పం తో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై పల్లె నిద్ర కార్యక్రమం

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 4** చింతలపూడి మండలం, ప్రగడవరం ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు వారి సిబ్బందితో కలిసి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు పోలీసు శాఖ రక్షణ ను ప్రజల జీవితాల్లో భాగంగా మార్చే దిశగా, ఏలూరు జిల్లా పోలీసు ఎస్పీ శ్రీ కే.పి.సా. కిషోర్, ఐపీస్ యొక్క ఆదేశాలపై జంగారెడ్డిగూడెం డీఎస్పీ పర్యవేక్షణలో, పల్లె నిద్ర కార్యక్రమం ను ప్రగడ వరం గ్రామంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సిహెచ్ రాజశేఖర్ ఎస్ఐ కుటుంబరావు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు గ్రామస్తులతో ముఖా ముఖి సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే దిశగా చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపూడి ఇన్స్పెక్టర్ శ్రీ సి.హెచ్. రాజశేఖర్ ప్రజలకు ముఖ్యమైన విషయాలను వివరించారు: సైబర్ క్రైమ్ సంబంధిత ఘటనలు ఎదురైతే వెంటనే 1930 కి సమాచారం ఇవ్వాలని వారు వెంటనే సహాయాన్ని అందిస్తారు అనే అంశంపై అవగాహన అవసరమని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు "డయల్ 112" సేవను వినియోగించుకోవాలని కోరారు. ఏదైనా గోప్యమైనటువంటి సమాచారం ఉన్నయెడల జిల్లా ఎస్పీ యొక్క వాట్సాప్ నెంబర్: 9550351100 ద్వారా సమస్యలు యొక్క సమాచారం పంపించవచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాల నివారణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వవచ్చని చెప్పారు. సమాచారం అందించిన వారి యొక్క గోప్యతను పూర్ణంగా కాపాడతామని హామీ ఇచ్చారు. "పల్లె నిద్ర" కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలతో నిత్య సంబంధం పెంపొందించి, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, భద్రతతో పాటు మానవీయతను బలపరచడం లక్ష్యంగా చింతలపూడి పోలీసు కృషి కొనసాగిస్తోంది అని చింతలపూడి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ప్రజలకు హామీ ఇచ్చినారు10

## వడ్డేపల్లెలో నీటి సమస్య పరిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

- ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి



**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మే 4:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లి మండలం,వడ్డేపల్లి గ్రామంలో గతంలో వేసిన బోరుకు నూతన మోటర్ బిగించి గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చాలా గ్రామాలలో నీటి సమస్య ఉండడంతో నూతన బోర్లు వేసి గ్రామాలకు నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి గ్రామ ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో వడ్డేపల్లి గ్రామ ప్రజలు మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి, యనమల మదన్మోహన్, తూపిరెడ్డి నవీన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, ఓబులేసు సిద్దప వెంకట్రాంరెడ్డి , సయ్యద్ ముక్తార్ అహ్మద్ భాస్కర్ రెడ్డి నాగరాజు, యనమల విశ్వనాథ్, రవి రాజు ధర్మరాజు ప్రజలు ప్రజలు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## రూపానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేద వికలాంగుడికి ఆర్థిక సహాయం



**ముక్కా వారి పల్లి, జన సముద్రం, న్యూస్ మే 4** ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 04-05-25 న పేద వికలాంగుడికి 2000 రూపాయలు ఆర్థిక సహాయం నగదు రూపంలో అందించి ఇలాంటి పేదవారిని ఎంతో మందిని ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటున్నారని ముక్కారూపానంద రెడ్డి పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవం సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయము నందు భారీ అన్నదానం ఏర్పాటు చేసి పేద వికలాంగుడికి 2000 నగదు అందించి పేద మహిళలకు నూతన చీరలను వితరణ చేసిన జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి.

## ప్రజలందరిపై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దీవెనలు ఉండాలి:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.04.** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాము...ప్రజలందరిపై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలు ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ శ్రీనివాస సెంటర్లో జరుగుతున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 54 ఆరాధన మహోత్సవాల్లో భాగంగా.... దేవరకొండ నాగన్న సత్రం ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు... అనంతరం ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందచేయగా.... ఉత్సవ కమిటీ పెద్దలు ఎమ్మెల్యే రాముకు గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ....శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ఎంతో వైభవంగా జరుగుతున్న స్వామివారి కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గుడివాడ శ్రీనివాస సెంటర్లో ప్రతిఏటా ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ పెద్దలను ఆయన అభినందించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణ సంఘీయుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని సంఘీయులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పెద్దలు కోటా నూకరాజు, పులవర్తి ఆనంద్, దుర్గా చారి, నారాయణ, పెదపాటి రవి, దుర్గాప్రసాద్, ముందూరి ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, దేవరపల్లి కోటి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్న పిన్నెల్లి.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 4.** మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మరియు గోవిందమ్మ గార్ల ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు.

## కార్యకర్తకు భరోసా ఇచ్చిన పిన్నెల్లి.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 4.** మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో పార్టీ నాయకుడు గొట్టేముక్కల ఏడుకొండలు, పద్మ వారి కిరాణా దుకాణము ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం కాగా, ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు.

## లక్ష్మయ్య వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి



**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మే 4:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆదివారం లక్కిరెడ్డిపల్లె పర్యటన సందర్భంగా వడ్డేపల్లి గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఆర్.లక్ష్మయ్య తన కాలుకు గాయం ఏర్పడడంతో వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేయాలని మంత్రివర్యులను కోరారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి అప్పటికప్పుడే ఆయన వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసి లక్ష్మయ్య కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఫోన్ చేసి తెలిపారు.

## మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి ప్రభుత్వాసుపత్రికి 30 చేర్స్ వితరణ



- ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 4:-** లికీ" శే" స్వర్గీయ మండిపల్లి నాగిరెడ్డి గారి 33వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి 30 చైర్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వైద్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్లు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.